దండాలయ్యా.. ఉండ్రాళ్లయ్యా

- ఘనంగా గణనాథుడికి పూజలు
- ఆయా మండపాల వద్ద అన్నదానాలు
- పెద్ద ఎత్తున పాల్గొన్న భక్తులు



కూకట్‌పల్లిలోని వినాయకుడి పూజలో వినాయక భక్త బృందం సభ్యులు



లక్ష్మీనగర్‌లో జరిగిన పూజలో ఏడీఆర్ ట్రస్ట్ చైర్మన్ అర్సనపల్లి దామోదర్‌రావు, సతీష్‌రెడ్డి, దేశాల్, భాస్కరరావు



కూకట్‌పల్లి వినాయకుడి పూజలో ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ తదితరులు



మోతీనగర్‌లో పాల్గొన్న ఎంపీ ఈటల రాజేందర్, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు, కార్పొరేటర్ మహేందర్



బాలాజీనగర్ వినాయకుడి పూజలో పీఏసీ చైర్మన్ గాంధీ తదితరులు



వినాయక మండపంలో గణనాథుడికి పూజలు చేసిన ఎమ్మెల్సీ నవీన్‌కుమార్ తదితరులు



పూజలో అంజయ్య నగర్ రిటైల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సత్యనారాయణ



భవానీనగర్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్‌కుమార్ తదితరులు



సేవాలాల్‌నగర్‌లో సీఐ సుబ్బారావును సన్మానిస్తున్న నిర్వాహకులు

కూకట్‌పల్లి జంట సర్కిళ్ల పరిధిలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో ఘనంగా కొనసాగుతున్నాయి. ఆదివారం పలు మండపాలలోని వినాయకుల వద్ద ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు మాధవరం కృష్ణారావు, పీఏసీ చైర్మన్ గాంధీ, కార్పొరేటర్‌లు పూజలు నిర్వహించారు. వివిధ కాలనీల్లో అన్నదానాలు నిర్వహించారు. మహిళలు కుంకుమ పూజల్లో పాల్గొన్నారు. ఉదయం, సాయంత్రం గణనాథుడికి ప్రత్యేక పూజలు చేశారు. -కూకట్‌పల్లి, జోన్‌బృందం



మూసాపేట్ పవర్ నగర్‌లోని సాధన రెసిడెన్సీ వినాయకుడి నిమజ్జనంలో పాల్గొన్న భక్త బృందం



కూకట్‌పల్లిలోని వడ్డేపల్లి ఎన్‌క్లేవ్‌లో ఏర్పాటు చేసిన వినాయకుడి లడ్డూను రూ.5.80 లక్షలకు దక్కించుకున్న కార్ డెక్కర్స్ యజమాని కిరణ్



పూజలో పాల్గొన్న వివేకానందనగర్ డివిజన్ కార్పొరేటర్ మాధవరం రోజాదేవి రంగారావు



అవంతినగర్ ఈస్ట్ కాలనీలో పూజలో పాల్గొన్న భక్తులు



లక్ష్మీనగర్ సంక్షేమ సంఘం వినాయకుడి వద్ద నృత్యం చేసిన కూచిపూడి నృత్య కళాకారులు



ఓల్డ్ బోయిన్‌పల్లిలో వినాయకుడి వద్ద సాంస్కృతిక ప్రదర్శన



దయార్‌గూడలోని మహరాజ్ సేన మండపంలో జరిగిన పూజలో పాల్గొన్న యువత



ఏఎస్ రాజు నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ వినాయకుడి లడ్డూను రూ.1.90 లక్షలకు దక్కించుకున్న భక్తులు

నాణ్యమైన వైద్యం అందించాలి



క్లినిక్‌ను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్

ఆల్విన్‌కాలనీ: భాగ్యనగర్‌కాలనీలో నూతనంగా ఏర్పాటు చేసిన వి-రూట్ డెంటల్ క్లినిక్‌ను కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దంత వైద్యశాల ద్వారా పేషెంట్లకు మంచి వైద్యం అందించాలని డాక్టర్ స్రవంతికి సూచించారు. పేదలకు సేవలు అందించి గుర్తింపు పొందాలన్నారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, కృష్ణారావు, కట్టా శ్రీనివాస్, మోహన్‌రావు, పరమేష్, భాస్కర్‌రెడ్డి, దస్తగిరి, రమేష్, దినేష్ రెడ్డి పాల్గొన్నారు.

వివేకానందనగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా చంద్రారెడ్డి



విజయం సాధించిన నూతన కార్యవర్గ సభ్యులు

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ సంక్షేమ సంఘం ఎన్నికలు సంక్షేమ సంఘం కార్యాలయంలో ఆదివారం నిర్వహించారు. ఈ ఎన్నికల్లో అధ్యక్షుడిగా కె.చంద్రారెడ్డి ఎన్నికయ్యారు. నూతన కార్యవర్గం ఉపాధ్యక్షులుగా ఎం. సత్యనారాయణ, కార్యదర్శిగా ఎస్.వి. సూర్య ప్రకాష్‌రావు, కోశాధికారిగా వై. వెంకటేశ్వర రెడ్డి, డైరెక్టర్లుగా రవికుమార్, కెఎస్ఎన్‌రావు, కమలాకర్ రెడ్డి, రాజేష్, శంకర్‌రావు, నారాయణ పటేల్‌లు ఎన్నికయ్యారు.

మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన నేతలు



ఆల్విన్‌కాలనీ: బీజేపీ వివేకానందనగర్ డివిజన్ అధ్యక్షులు ఎస్.వంశీరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రామారావు నగర్‌కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని బీజేపీ నాయకులు వీక్షించారు. కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు జే శ్రీనివాస్, నరసింహ, బంటి, డివిజన్ ప్రధాన కార్యదర్శి వేణు, మహిళా మోర్చా డివిజన్ మాజీ అధ్యక్షురాలు లలితారెడ్డి, నాయకులు భాస్కర్ గౌడ్, మనోజ్ పాల్గొన్నారు.

హౌస్ అరెస్టులు అప్రజాస్వామికం



వడ్డేపల్లి రాజేశ్వరరావును హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

కూకట్‌పల్లి: పీఎం నరేంద్రమోదీ తల్లిపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అవమానకర వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, నిరసన తెలియజేయకుండా హౌస్ అరెస్టులు చేయడం అప్రజాస్వామికమని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు అన్నారు. కూకట్‌పల్లి పోలీసులు ఆదివారం ఆయనను హౌస్ అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్కరికీ నిరసన వ్యక్తం చేసే హక్కు ఉందని అన్నారు.

ఎఫ్‌డీడీఐలో కొనసాగుతున్న క్రీడోత్సవాలు



రాయదుర్గం: జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని రాయదుర్గంలోని ఎఫ్‌డీడీఐ-హైదరాబాద్ క్యాంపస్‌లో క్రీడోత్సవాలు ఉత్సాహంగా సాగుతున్నాయి. ఈ క్రీడోత్సవాలలో ఎఫ్‌డీడీఐ విద్యార్థులు, ఫ్యాకల్టీ, వారి పిల్లలు ఉత్సాహంగా పాల్గొన్నారు. 50 మీటర్ల పరుగు పందెం, స్పూన్ రేస్, టగ్ ఆఫ్ వార్ పోటీలను ఆదివారం నిర్వహించారు. 3వ తేదీ విజేతలకు ఈడీ బహుమతులను ప్రదానం చేస్తారు. ఈ క్రీడలను ఎఫ్‌డీడీఐ క్రీడలు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ శ్రీనివాసన్, డాక్టర్ చిత్రేష్ శ్రీవాత్సవ, నరేష్‌కుమార్, డాక్టర్ వికాస్, అమిత్ పర్యవేక్షించారు.

స్పాట్ అడ్మిషన్లకు స్పందన కరువు!

- ఆసక్తి చూపని విద్యార్థులు, తల్లిదండ్రులు
- జేఎన్‌టీయూలో 908 సీట్లు మిగులు



బాలానగర్: జేఎన్‌టీయూ పరిధిలోని ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాలలో భర్తీ కాకుండా మిగిలిపోయిన ఇంజినీరింగ్ స్పాట్ అడ్మిషన్లకు స్పందన కరువైంది. ఆగస్టు 26 నుంచి 29 వరకు యూనివర్సిటీ అడ్మిషన్స్ విభాగం డైరెక్టర్ బాలు నాయక్ ఆధ్వర్యంలో 978 ఇంజినీరింగ్ సీట్లకు స్పాట్ అడ్మిషన్లు నిర్వహించారు. జేఎన్‌టీయూహెచ్‌లోని 23 సీట్లకు 23 స్పాట్ అడ్మిషన్లు వచ్చాయి. సుల్తాన్‌పూర్ ఇంజినీరింగ్ కళాశాలలోని 15 సీట్లకు 15 సీట్లు భర్తీ అయ్యాయి. మంథని ఇంజినీరింగ్ కాలేజీలో 34 సీట్లకు కేవలం 5 సీట్లు, వనపర్తి ఇంజినీరింగ్ కాలేజీలో 223 సీట్లకు 9 సీట్లు, సిరిసిల్ల ఇంజినీరింగ్ కాలేజీలో 223 సీట్లకు 7 సీట్లు, పాలేరు ఇంజినీరింగ్‌లో 233 సీట్లకు 5 సీట్లు, మహబూబాబాద్ ఇంజినీరింగ్ కాలేజీలో 227 సీట్లకు 6 సీట్లు భర్తీ అయ్యాయి. స్పాట్ అడ్మిషన్స్ కొరకు ఎంత ప్రచారం చేసినా ఇంకా యూనివర్సిటీ పరిధిలో నడిచే ప్రభుత్వ ఇంజినీరింగ్ కాలేజీలలో ఇంకా 908 సీట్లు మిగిలిపోయాయి. ప్రవేశ పరీక్ష ఉత్తీర్ణులు కాకపోయినా స్పాట్ అడ్మిషన్స్‌కు రావచ్చని తెలిపినా విద్యార్థుల నుంచి స్పందన అంతంత మాత్రంగానే ఉంది. వసతులు, అధ్యాపకులు, బిల్డింగ్స్ లేని చోట తమ పిల్లలను చేర్పించడానికి తల్లిదండ్రులు సుముఖత వ్యక్తం చేస్తున్నట్లు తెలుస్తోంది. లక్షల రూపాయలు ఫీజులు చెల్లించి అయినా తమ పిల్లలను ప్రైవేట్ ఇంజినీరింగ్ చదివించడానికి విద్యార్థుల తల్లిదండ్రులు మొగ్గు చూపుతున్నారు.

పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల ప్రీ మీట్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న పూర్వ విద్యార్థులు



మాట్లాడుతున్న డాక్టర్ రావూస్

కూకట్‌పల్లి: ఒంగోలులోని పీవీఆర్ మున్సిపల్ హైస్కూల్ శతాబ్ది ఉత్సవాల ప్రీ-మీట్ ఆదివారం డాక్టర్ రావూస్ ఈఎస్‌టీ సూపర్ స్పెషాలిటీ ఇంటర్నేషనల్ హాస్పిటల్‌లో ఘనంగా నిర్వహించారు. శతాబ్దం పూర్తి చేసుకున్న పాఠశాల చరిత్రను స్మరించుకుంటూ రాబోయే ఉత్సవాలకు స్ఫూర్తిగా ఉండేలా ఏర్పాట్లు జరుగుతున్నాయని కన్వీనర్ ఆరిగ వీర ప్రతాప్, కో కన్వీనర్ బేతంశెట్టి హరిబాబు తెలిపారు. డాక్టర్ రావూస్ పీవీఆర్‌ఎంహెచ్‌ఎస్ పూర్వ విద్యార్థి. ఈ ప్రీ-మీట్‌లో పూర్వ విద్యార్థులు, నిర్వాహకులు పాల్గొని ఉత్సవాల విజన్, థీమ్, బాధ్యతల విభజన, ప్రచారం, కార్యాచరణపై ప్రణాళిక రూపొందించి వివిధ కమిటీలను ఏర్పాటు చేశారు. కమిటీలో రిటైర్డ్ డీజీపీ నండూరి సాంబశివరావు, రిటైర్డ్ డీఐజీ తోట వెంకటరావు, రాజా సినీ రచయిత, తలవర్జుల శివాజీ, సీనియర్ జర్నలిస్టు ఆదిపూడి గాయత్రి ప్రసాద్, ప్రముఖ పారిశ్రామిక వేత్త కురవి రఘురాం, ఇతర ప్రముఖులు నారా చాణక్య, ధారా శ్రీవల్లి, బయ్యవరపు రాజ్యలక్ష్మి, కో కన్వీనర్లు సీతాపద్మ, సీతా, అరుణ ఉన్నారు. ఈ సమావేశంలో పూర్వ విద్యార్థులు 150 మంది వివిధ బ్యాచ్‌ల వారు పాఠశాల శతాబ్ది ఉత్సవాలను శాశ్వత గుర్తింపు కలిగించేలా తీర్చిదిద్దుతామని తెలిపారు.

సర్టిఫికెట్లు ప్రదానం

గచ్చిబౌలి: కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా గచ్చిబౌలిలోని డీఎల్‌ఎఫ్ భవనంలో సైబేజ్ సాఫ్ట్‌వేర్ కంపెనీ సైబేజ్ ఖుష్బూ కార్యక్రమం ద్వారా శిక్షణ పొందిన వారికి సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఎస్‌వీఆర్ అనంత ఆదిత్య ఫౌండేషన్ సహకారంతో పదవ తరగతి, ఇంటర్, డిగ్రీ చదివి ఖాళీగా ఉంటున్న యువతీ, యువకులకు రెండు నెలల ఉచిత కంప్యూటర్ కోర్సుని అందించారు. ఎంఎస్‌ఆఫీస్, టూల్స్ వర్డ్, ఎక్సెల్, పవర్ పాయింట్, ఇంటర్నెట్ కాన్సెప్ట్, ఈమేయిల్ రైటింగ్, టైపింగ్, బేసిక్ ఇంగ్లీష్, కమ్యూనికేషన్ స్కిల్స్ అంశాలపై శిక్షణ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సైబేజ్ కంపెనీ డెలివరీ మేనేజర్ రవిశర్మ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితిలో నైపుణ్యాలు లేకుండా ఉద్యోగాలు దొరకడం కష్టంగా మారిందన్నారు. 250 మందికి శిక్షణ ఇచ్చామని తెలిపారు. కార్యక్రమంలో కంపెనీ సీఎస్‌ఆర్ ఎగ్జిక్యూటివ్ ధనంజయ్, ఎస్‌వీఆర్ అనంత ఆదిత్య ఫౌండేషన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కాలనీల్లో వసతులు కల్పించడమే లక్ష్యం

సుభాష్‌నగర్: ఆయా కాలనీల్లో వసతులు కల్పించడమే లక్ష్యమని కార్పొరేటర్ సత్యనారాయణ అన్నారు. సూరారం డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీలో రూ. 50 లక్షల వ్యయంతో సీసీ రోడ్డు పనులను ఆదివారం స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామని తెలిపారు. డివిజన్‌లో సీసీ రోడ్లు లేని ప్రాంతాలను గుర్తించామని, దశలవారీగా రోడ్డు సౌకర్యం కల్పిస్తామన్నారు.టీఎస్ఐఐసీ కాలనీ ప్రెసిడెంట్ రాజు, ఎల్లైట్ కౌంటీ ప్రెసిడెంట్ సిద్ధిక్, చెక్క సురేష్, గిరిధర్ పాల్గొన్నారు.

డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుబడ్డ 56 మంది వాహనదారులు

కుత్బుల్లాపూర్: సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలోని మేడ్చల్ ట్రాఫిక్ డీసీపీ పరిధిలో నిర్వహించిన డ్రంకన్ డ్రైవ్‌లో 56 మంది వాహనదారులు పట్టుబడ్డారు. శుక్ర, శనివారాల్లో నిర్వహించిన స్పెషల్ డ్రైవ్‌లో బాలానగర్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 15 మంది, జీడిమెట్ల పరిధిలో 11 మంది, అల్వాల్ ట్రాఫిక్ పీఎస్ పరిధిలో 22 మంది, మేడ్చల్ పీఎస్ పరిధిలో 18 మంది వాహనదారులు పట్టుబడగా.. వారి వాహనాలను సీజ్ చేసి కేసు నమోదు చేశారు.

మార్షల్ ఆర్ట్స్‌తో శారీరక దారుఢ్యం

చింతల్: మార్షల్ ఆర్ట్స్‌తో ఆత్మరక్షణతో పాటు శారీరక దారుఢ్యం పెంపొందుతుందని కార్పొరేటర్ విజయశేఖర్‌గౌడ్ అన్నారు. చింతల్ డివిజన్ వైఎంఎస్ కాలనీలో విక్టరీ మార్షల్ ఆర్ట్స్ అకాడమీని ఆదివారం మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ తుంగ లక్ష్మారెడ్డితో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో దేగల కృష్ణమూర్తి, భగత్‌సింగ్ నగర్ సంక్షేమ సంఘం అధ్యక్ష, కార్యదర్శులు కొండల శ్రీనాథ్ రావు, సత్యం, కరాటే మాస్టర్ కావలి ఎల్లేష్‌గౌడ్, వెంకటేశంగౌడ్ పాల్గొన్నారు.

రేపటి నుంచి జోనల్ స్థాయి వాలీబాల్ పోటీలు

కూకట్‌పల్లి: కూకట్‌పల్లి, బాలానగర్ స్కూల్ గేమ్స్ మేడ్చల్ మల్కాజ్‌గిరి జోనల్ స్థాయి వాలీబాల్ టోర్నమెంట్స్ మంగళవారం నుంచి కూకట్‌పల్లి పీఎస్ఎం స్కూల్‌లో జరగనున్నాయి. ఈ టోర్నమెంట్‌లో ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొనవచ్చని కూకట్‌పల్లి జోనల్ సెక్రటరి యాదయ్య తెలిపారు. టోర్నమెంట్‌లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులతో పాటు జిల్లా స్థాయికి ఎంపికలు ఉంటాయని తెలిపారు. జనవరి 1, 2012 తర్వాత పుట్టిన వారు అండర్ 14, జనవరి 1, 2009 తర్వాత పుట్టిన వారు అండర్ 17 కు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. మరిన్ని వివరాలకు 9949502072 నెంబర్‌లో సంప్రదించాలని పేర్కొన్నారు.

రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనం



ఆల్విన్‌కాలనీ: బిహార్‌లో కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ప్రధాని తల్లిని అసభ్య పదజాలంతో దూషించడాన్ని ఖండిస్తు బీజేపీ నాయకులు రాహుల్‌గాంధీ దిష్టిబొమ్మను ఆదివారం వివేకానందనగర్‌లో దహనం చేశారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధి కొరడాల నరేష్ మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు డాక్టర్ ఎన్. వంశీరెడ్డి, అర్బన్ జిల్లా కార్యదర్శి కళ్యాణి దుర్గా ప్రసాద్, పార్టీ సీనియర్ నాయకులు సుదర్శన్‌రావు, భాస్కర్‌గౌడ్, గోపాల రావు, మనోజ్‌కుమార్, డివిజన్ ప్రధాన కార్యదర్శులు రేపన్ రాజు, వేణు, నాగేందర్ రెడ్డి, మల్లికార్జున్‌రెడ్డి, లలితారెడ్డి, మమత, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

మోతీనగర్ కో ఆపరేటివ్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం



వివరాలు వెల్లడిస్తున్న అధ్యక్షులు డా. ఎస్.వి. ప్రసాద్

మోతీనగర్: మోతీనగర్ కమిటీ హాల్‌లో మోతీనగర్ కో ఆపరేటివ్ లిమిటెడ్ సర్వసభ్య సమావేశం ఆదివారం జరిగింది. బకాయిల వసూలు, గత పాలకుల సమయంలో షాపులపై ఉన్న రూ.75 లక్షల బకాయిలలో రూ.36 లక్షలు వసూలు చేసినట్లు ఎంసీహెచ్ఎస్ అధ్యక్షుడు డాక్టర్ ఎస్.వి. ప్రసాద్ తెలిపారు. అభివృద్ధికి ప్రతిపాదనలు సభ్యుల ఆమోదంతో ఐదు అంతస్తుల బిల్డింగ్ నిర్మాణ వివరాలను తెలిపారు. షాపు నెంబర్ 11లో మెడికల్ జనరల్ స్టోర్ ప్రారంభం చేయనున్నట్లు సొసైటీ సభ్యులకు 25 శాతం రాయితీ అందజేయనున్నట్లు తెలిపారు. అదే విధంగా ఫంక్షన్ హాలు అద్దెకు 50 శాతం రాయితీ మున్సిపాలిటీ సహకారంతో నీటి సరఫరా మెరుగుదల, డ్రైనేజీ లైన్ల విస్తరణ వంటి పలు అభివృద్ధి, సంక్షేమ చర్యలకు సభ్యులందరు తమ సంపూర్ణ మద్దతు తెలిపారన్నారు. సమావేశంలో ఉపాధ్యక్షురాలు పి. సుధాకరాణి, సెక్రటరీ బి. సీతారామయ్య, కోశాధికారి పీఎస్‌మూర్తి, సభ్యులు ఆర్ శ్రీనివాసన్, శ్రీనివాసరావు, ఎన్. అంజిరెడ్డి, తులసీదాస్, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

స్పందించారు.. చెత్తను తొలగించారు

సాక్షి ఎఫెక్ట్



మోతీనగర్: మోతీనగర్ డివిజన్‌లో కొన్ని రోజుల నుంచి చెత్తా చెదారం ప్రధాన వీధులతో పాటు బస్తీ, కాలనీల్లో మినీ డంపింగ్ యార్డులను తలపించే విధంగా తయారయ్యాయి. 'ఇదేం చెత్త.. తరలించుకుంటే ఎట్ల అనే శీర్షికతో పేరుకుపోయిన చెత్త, ఇతర వ్యర్థాలపై సాక్షిలో ఆదివారం కథనం ప్రచురితమైంది. జీహెచ్ఎంసీ మూసాపేట సర్కిల్ పారిశుద్ధ్య సిబ్బంది స్పందించి చెత్తా చెదారాన్ని తొలగించారు.



పేరుకుపోయిన చెత్తా చెదారం తొలగిస్తున్న పారిశుద్ధ్య సిబ్బంది